

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

# సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమ పాలన సాధ్యం

- అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్న మ్యానిఫెస్టో
- కోరుట్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా
- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- బీఆర్‌ఎస్‌లో చేరిన 100 మంది యువకులు

కోరుట్ల, నవంబర్ 11: బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సీమ్మార్ గార్డెన్‌లో ముదిరాజ్ సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ సహకారంతో కోరుట్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటుందన్నారు. తెలంగాణ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ముదిరాజ్‌ల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తాను ఎల్లవేళాల ప్రజలకు అండగా నిలిచి ప్రజా సేవ చేశానన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన మీ రుణం తీర్చుకోలేనిదన్నారు. నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడైన తన కుమారుడు సంజయ్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పట్టణంలోని 20వ వార్డులో కౌన్సిలర్ గంధం గంగాధర్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు, 50 మంది ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, కౌన్సిలర్ పోగుల ఉమారాణి, కోఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కల్యాణి, సంఘం అధ్యక్షుడు సత్యం, సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సంజయన్న దరువు సీడీ ఆవిష్కరణ



సీడీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

కోరుట్ల రూరల్, నవంబర్ 11: పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో సంజయన్న దరువు సీడీని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శనివారం ఆవిష్కరించారు. ఈ మేరకు చిన్నమెట్‌పల్లి గ్రామానికి చెందిన బొల్లె వనిత పాడిన సంజయన్న దరువు సీడీని ఎమ్మెల్యే విడుదల చేశారు. పాట విని వారిని అభినందించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, బీఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు అన్నం అనిల్, దారిశెట్టి రాజేశ్, సహకార సంఘ అధ్యక్షులు ఎలిశెట్టి భూంరెడ్డి, అయిల్నేని జగన్మోహన్‌రావు, నాయకులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, నూత్‌పెల్లి ముత్తయ్య, ఎండీ తహీం, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

మారుతీనగర్, నవంబర్ 11: మెట్‌పల్లి ఎక్సైజ్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ రాధ తెలిపారు. శనివారం మెట్‌పల్లి ఎక్సైజ్ పరిధిలో జరిపిన దాడుల్లో గుడుంబా, బెల్లం పానకాలను ధ్వంసం చేసి, 183 లీటర్ల మద్యం, అక్రమంగా మద్యం తరలిస్తున్న రెండు వాహనాలను స్వాధీనం చేసుకొని 25మందిని అరెస్టు చేశారు. అలాగే 29 మందిని ఆయా తహసీల్దార్ల ఎదుట బైండోవర్లు చేసి 129 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఆమె వివరించారు. దాడుల్లో ఎస్‌ఐ మజీద్, ఎస్‌ఉఐ అఫ్రోజ్, కానిస్టేబుల్ రాంచందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌కు 150 కుటుంబాల మద్దతు

- గోధూర్‌లో తీర్మానం చేసిన ఒడ్డెరాజు కులస్తులు
- తీర్మాన ప్రతిని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు అందజేత
- పలువురు బీఆర్‌ఎస్‌లో చేరిక



గోధూర్‌లో 150 కుటుంబాల మద్దతు తీర్మాన పత్రాన్ని ఎమ్మెల్యేకు అందిస్తున్న ఒడ్డెరాజులు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 11: నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అని, ఈసారి పోటీల్లో ఉన్న ఆయన తనయుడు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకే తమ మద్దతంటూ గోధూర్ గ్రామ ఒడ్డెరాజు కులస్తులు తీర్మానం చేశారు. ఈ మేరకు ఆ సంఘ భవనంలో 150 మంది కుటుంబ సభ్యులు తీర్మాన పత్రాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా, వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు ఎమ్మెల్యేను ఒడ్డెరాజులు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఒడ్డెరాజుల సంక్షేమానికి అహర్నిషలు కృషి చేశానని, మరింత అభివృద్ధికి తనతనయుడు సంజయ్ కృషి చేస్తారన్నారు. గత ప్రభుత్వాలు ఒడ్డెరాజులను పట్టించుకున్న పాపాన లేదని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి దిశలో తీసుకెళ్లామన్నారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని, పనిచేసే ప్రభుత్వానికి మద్దతు పలుకాలన్నారు. నియోజకవర్గంలో యువతకు ఉద్యోగాల కల్పనతోపాటు వైద్యం, నియోజకవర్గ అభివృద్ధికి తన తనయుడు మరింత కృషి చేస్తారని హామీ ఇచ్చారు. తనను ఆదరించినట్లుగానే కోరుట్ల ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, తన తనయుడు సంజయ్‌ను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచ్ సోమ ప్రభాకర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దశరథ్‌రెడ్డి, నాయకులు జాజాల జగన్‌రావు, నేమూరి సత్యనారాయణ, నేరెళ్ల దేవేందర్, వెల్మల శ్రీనివాస్‌రావు, కల్లెడ గంగాధర్, రెబ్బాటి రాజేందర్, జేడీ సుమన్, భూమేశ్, వాల్గొట్ నరేశ్, నేమూరి నరేశ్, తిరుపతిరెడ్డి, మాదం భూమన్న, స్వామి, పురుషోత్తం, బైరి వెంకటస్వామి, గంగాధర్, నరేశ్, బాజన్న, ఒడ్డెరాజుల సంఘం ప్రతినిధులు సంపంగి లక్ష్మీనారాయణ, బోదాసు రాజేందర్, అల్లెపు నగేశ్, అల్లెపు నారాయణ, ఒడ్డెరాజుల మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో కేంద్ర పోలీస్ బలగాల కవాతు



కవాతు చేస్తున్న పోలీసులు

కోరుట్ల, నవంబర్ 11: పట్టణ పురవీధుల్లో శనివారం కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజల్లో చైతన్యం కలిగించేలా పోలీస్ బలగాలతో కలిసి పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుంచి నంది చౌక్, కొత్త బస్టాండ్, డైమండ్ రెస్టారెంట్ నుంచి జాతీయ రహదారి మీదుగా కార్గిల్ చౌక్, వేంకటేశ్వరాలయం, వాసవి ఫంక్షన్ హాల్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. లిటిల్ జీనియస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఫ్లాగ్‌మార్చ్‌కు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు, మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి, బీఎస్ఎస్ అసిస్టెంట్ కమాండెంట్ సురేశ్, కోరుట్ల, మెట్‌పల్లి సీఐలు ప్రవీణ్‌కుమార్, లక్ష్మీనారాయణ, ఎస్ఐలు కిరణ్, కిరణ్‌కుమార్, శ్యామ్‌రాజ్, చిరంజీవి, ఉమాసాగర్, నవీన్, వేణు, డిస్ట్రిక్, పోలీస్ గార్డ్స్, బీఎస్ఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

## 'గొల్ల, కుర్మ కులస్తులకు అన్యాయం చేసిన బీజేపీ'

మల్లాపూర్, నవంబర్ 11: రాష్ట్రంలో బీజేపీ పార్టీ గొల్ల, కుర్మ కులస్తులకు తీవ్ర అన్యాయం చేసిందని అఖిల భారత యాదవ సంఘం మండలాధ్యక్షుడు సంగ గంగరాజం యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో యాదవ, కురుమ సంఘాల నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తుల ఉమను బీజేపీ పార్టీ ప్రకటించడంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిందన్నారు. బీజేపీ అధిష్టానం ఆమె బీసీ కావడంతో చివరి క్షణంలో బీ-ఫామ్ ఇవ్వకపోవడం సరికాదని, రానున్న రోజుల్లో బీసీ సామాజిక వర్గంతో పాటు, గొల్ల, కుర్మ కులస్తులు సమష్టిగా బీజేపీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు. ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనరేకుల సంతోష్‌యాదవ్, నాయకులు వెల్పుల రాజగంగారం, మదన్, నరేశ్, శంబు అనిల్, ఎగుర్ల మధు, సోమయ్య, మధు, తిరుపతి, అనిల్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి అవకాశమివ్వండి..



మెట్‌పల్లి : ఫొటో, వీడియో గ్రాఫర్లతో బీఆర్‌ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల



మెట్‌పల్లి: ప్రచారం చేస్తున్న కల్వకుంట్ల సరోజన, బీఆర్‌ఎస్ శ్రేణులు

## గ్రామాల్లో నాయకులు ప్రచారం

మెట్‌పల్లి, నవంబర్ 11: పట్టణంలో ఫొటో, వీడియో గ్రాఫర్లను బీఆర్‌ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల కలిసి మద్దతు కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఇక్కడ బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్ బంగారు కాళ్ల కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి, నవంబర్ 11: తొమ్మిదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ఆశీర్వదించి కోరుట్ల ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు సతీమణి సరోజన అన్నారు. శనివారం మెట్‌పల్లి పట్టణంలోని 15వ వార్డులో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, రాబోయే రోజుల్లో చేపట్టే సంక్షేమ పథకాలను వివరించారు. ఆమె వెంట మున్సిపల్ కౌన్సిలర్లు పిప్పెర లలిత, మార్గం లక్ష్మి, ఉజగిరి లక్ష్మి, బీఆర్‌ఎస్ నాయకులు మర్రి సహదేవ్, పిప్పెర రాజేశ్, ద్యావతి అరుణ, గజం లక్ష్మి, రాయల్ నాయక్, ద్యావతి నారాయణ పాల్గొన్నారు.

మల్లాపూర్, నవంబర్ 11: సంగెం-శ్రీరాంపూర్, ఓబులాపూర్, ఓబులాపూర్ ఎస్టీ తండా, నడికుడ గ్రామాల్లో కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లకు మద్దతుగా మండల, గ్రామస్థాయి బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు, రానున్న ఎన్నికల్లో సంజయ్‌కు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే సంగెం-శ్రీరాంపూర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో సంజయ్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందాలని ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 11: పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం చేశారు. వెల్లుల్ల గ్రామంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎస్సీ కాలనీలో విస్తృత ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే చెర్లకొండాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ పటేరి సత్యనారాయణ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు.